

అధ్యాపకురాలు అనూషకు డాక్టరేట్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఆర్ట్స్ కళాశాల బయో టెక్నాలజీ విభాగం అధ్యాపకులు కె.అనూషకు డాక్టరేట్ లభించిందని ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర.ఆర్‌కె తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'మత్స్య ఆహారంలో వ్యాధికారక విబ్రియో జాతుల ఆవిర్భావాన్ని ప్రభావితం చేసే సూక్ష్మజీవుల పరస్పర చర్యలు' అనే అంశంపై ఆమె పరిశోధన చేశారన్నారు. ఆమె సమర్పించిన సిద్ధాంత వ్యాసానికి కృష్ణ యూనివర్సిటీ ఆమోద ముద్ర వేసిందన్నారు. ఈ నెల 22న ఆమెకు డాక్టరేట్‌ను ప్రదానం చేసిందని తెలిపారు. అనూష కళాశాలలో మహిళా ఎన్‌సిసి విభాగానికి సమన్వయకర్తగా ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా అనూష మాట్లాడుతూ పరిశోధనలపై మక్కువతో ప్రిన్సిపల్ తనను ప్రోత్సహించారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఆమెకు అభినందనలు తెలిపారు.

బియ్యం ధరలు పైపైకి

- ఖరీఫ్ ముగిసినా అదుపులోకి రానివైనం
- కిలో రూ.62కు చేరిన సన్నం రకాలు
- వంటింటి బడ్జెట్ తలకిందులు

ప్రజాశక్తి రాజమహేంద్రవరం ప్రతినిధి

బియ్యం ధరలు రోజురోజుకూ పైపైకి పోతున్నాయి. గత పదేళ్లలో ఎన్నడూ లేనంతగా గరిష్ఠ ధరలు పలుకుతుండరీతో కొనుగోలుదారులకు కష్టాలు తప్పడం లేదు. ఆర్నెల్లుగా బియ్యం ధరలు క్రమంగా పెరుగుతూ వస్తున్నాయి. ఖరీఫ్ సీజన్ అనంతరం ధరలు తగ్గుముఖం పడతాయని కొనుగోలుదారులతో పాటు రిటైల్ వ్యాపారులు సైతం ఆశించారు. కాని ప్రస్తుతం పూర్తి భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి. మార్కెట్‌లో బియ్యం ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ప్రధానంగా సన్నరకాల బియ్యం ధరలు కిలో రూ.62కు చేరుకోవడంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు.

మరోవైపు 76 కిలోల బిపిటి ధాన్యం బస్తా రూ.2,550 నుంచి రూ.2,700 వరకు ధర పలుకుతోంది. అదే విధంగా పాత బియ్యానికి డిమాండ్ ఉండటంతో కొందరు ఆవిరితో మరపట్టించిన బియ్యాన్ని కలిపి విక్రయిస్తున్నారు. బియ్యం విక్రయిస్తున్న కంపెనీలు పన్నుల నుంచి ఉపశమనం పొందడానికి 26 కిలోలు, 30 కిలోల బస్తాలను అందుబాటులోకి తెచ్చాయి. కేంద్ర ప్రభుత్వ మార్గ దర్శకాల ప్రకారం 25 కిలోల వరకు బ్రాండ్లతో అమ్ముతున్న బియ్యానికి పన్ను వసూలు చేస్తున్నారు. 25 కిలోలు దాటితే పన్ను ఉండదు. దీనిని దష్టిలో ఉంచుకుని వ్యాపారులు 26 కిలోల బస్తాలను విక్రయిస్తున్నారు. మార్కెట్లో 26 కిలోల సన్నబియ్యం బస్తా ధర రూ.1,550 నుంచి కంపెనీల వారీగా రూ.1,800 వరకూ ఉంది.

చిల్లర దుకాణాల్లో కిలోల లెక్కన తీసుకుంటే వీటి ధర మరింత పెరుగుతోంది. టోకుగా కిలో కనిష్ఠంగా రూ.54 నుంచి రూ.62 వరకూ ధర పలుకుతోంది. తూర్పు గోదావరి జిల్లాలో 1.75 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగింది. సుమారు 5 లక్షల మెట్రిక్ టన్నులు దిగుబడి వచ్చినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రభుత్వం ఆర్‌బికె ద్వారా 2.01 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసింది. వ్యాపారులు కొనుగోలు చేసిన ధాన్యంలో 55 శాతం వరకు తమిళనాడుకు రవాణా అవుతున్నాయి. పల్నాడు ప్రాంతం నుంచి కొంత తెలంగాణలోని మిర్యాలగూడ మిల్లర్లు వచ్చి ఇక్కడ కొనుగోలు చేసి విదేశాలకు ఎగుమతి చేశారు. హైదరాబాద్, విశాఖ వంటి నగరాలకు జిల్లా నుంచి సన్నబియ్యం రవాణా అవుతున్నాయి.

రైస్ మిల్లర్లు 80 కేజీలు మిల్లింగ్ చేస్తే సుమారు 57 కేజీల నుంచి 60 కేజీల వరకు బియ్యం దిగుబడి వస్తాయి. మిల్లింగ్ కోసం మిల్లర్లకు సుమారు రూ.150 ఖర్చవుతుంది. మిల్లు మెయింటెనెన్స్‌కు ఊక, తవుడు, నూకలు సరిపోతాయి. మొత్తంగా 80 కేజీల ధాన్యం బస్తాకు సుమారు రూ.2వేలు ఖర్చవుతుంది. దిగుబడి 57 కేజీలు రాగా.. కిలో రూ.48 చొప్పున రూ.2,736కు విక్రయిస్తున్నారు. మరికొందరు మిల్లర్లు రేషన్ బియ్యాన్ని ప్రజల నుంచి కేజీ రూ.13 నుంచి రూ.15వరకు కొనుగోలు చేస్తున్నారు. మిల్లింగ్ చేసే సమయంలో సన్నబియ్యంలో 20 శాతం వరకు ఈ రేషన్ బియ్యాన్ని కలిపేస్తున్నారు. వీటినే బ్రాండెడ్ పేరిట ప్యాకింగ్ చేసి అధిక ధరకు విక్రయిస్తున్నారు.వీటన్నిటి ప్రభావంతో గత పదేళ్లలో లేనంతగా రికార్డు స్థాయిలో ధరలు పెరిగాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.. ప్రతి కుటుంబం సగటున నెలకు 26 కిలోల బస్తా కొనుగోలు చేయాల్సి రావడంతో నెలకు రూ.300 వరకు అదనంగా వెచ్చించాల్సి వస్తోంది.

ఉమ్మడి జిల్లాల్లో వ్యాపారులు పెద్దఎత్తున నిల్వచేసిన ధాన్యాన్ని మార్కెట్లోకి తీసుకురాగలిగితే ధరలు అదుపు చేయవచ్చు.జిల్లా యంత్రాంగం ఆ దిశగా దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. క్రిస్మస్, భోగి, సంక్రాంతి పండుగల నేపథ్యంలో ప్రతి ఇంట్లో పిండి వంటలు, స్వీట్లు తయారు చేసుకోవడం పరిపాటి. బియ్యం ధరలు అందుబాటులో లేకపోవడంతో పాటూ కూరగాయలు, ఇతర అపరాల ధరలు సైతం నింగిని తాకుతున్నాయి. దిగువ మధ్యతరగతి కుటుంబాల ఇంటి బడ్జెట్ తలకిందులవుతోంది. గత ఆర్థిక సంవత్సరంతో పోల్చి చూస్తే నిత్యావసరాల కోసం నెలవారీ బడ్జెట్ రూ. 5వేల నుంచి రూ.8వేలకు చేరిందని వాపోతున్నారు.

ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

గత ఏడాదితో పోల్చితే బియ్యం ధరలు గణనీయంగా పెరిగాయి. సన్న రకాల రూ.62కు చేరాయి. మరోవైపు పప్పు దినుసులు, కూరగాయల ధరలు కూడా మండుతున్నాయి. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మా వేతనాలు పెరగటంలేదు. గత ఐదేళ్లుగా నాకు నెల జీతం రూ.18,000 మించి రావటంలేదు. నిత్యావసరాల ధరలు 25 నుంచి రూ30 శాతం వరకూ పెరిగాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ధరల నియంత్రణపై జోక్యం చేసుకోవాలి. నియంత్రణకు చర్యలు తీసుకోవాలి.

- కె.రామ్‌కుమార్, చిరుద్యోగి, తుమ్మలావ, రాజమహేంద్రవరం

జిల్లాలో క్రిస్మస్ సందడి

జిల్లాలో క్రిస్మస్ సందడి నెలకొంది. చర్చిలను రంగులతో, విద్యుత్ దీపాలతో అలంకరించారు. క్రిస్మస్ ట్రీలను ఏర్పాటు చేశారు. పలుచోట్ల ఏర్పాటు చేసిన పశువులపాకలు ఆకట్టుకున్నాయి. ఆదివారం రాత్రి నుంచే క్రైస్తవులు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రిస్మస్ సందర్భంగా బేకరీలు కిటకిటలాడాయి. క్రిస్మస్ కేక్‌లను కొనుగోలుకు ఎగబడ్డారు. రాజమహేంద్రవరం, ద్వారపూడిలో వస్త్రదుకాణాలు వినియోగదారులతో కిటకిటలాడాయి.

: ప్రజాశక్తి - రాజమహేంద్రవరం :

విద్యుత్ దీపాలతో అలంకరించిన గ్లోరియాడె చర్చి

తెలుగు మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -దేవరపల్లి

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న గజల్ శ్రీనివాస్ తదితరులు

ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జనవరి 5, 6, 7 తేదీల్లో రాజమహేంద్రవరంలో జరిగే 2వ ప్రపంచ తెలుగు మహాసభ కరపత్రాన్ని గోపాలపురం నియోజకవర్గం ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో సంచాలకులు అంబటి శ్రీనివాసరావు అధ్యక్షతన గజల్ శ్రీనివాస్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగు మహా సభలకు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. తెలుగు వైభవాన్ని తెలుగు కమ్మదనాన్ని అంతర్జాతీయంగా తెలపాలన్నారు. నూతన విద్యా విధానం ప్రకారం మాతృ భాషలోనే విద్యా విధానం జరగాలన్నారు. అప్పుడే విద్యార్థులు బోధన అంశాలను సులువుగా నేర్చుకోగలరన్నారు. రాజరాజ నరేంద్రుని పట్టాభిషేకం జరిగి వెయ్యి సంవత్సరాలైన సందర్భంలో నన్నయ్య మహాభారతాన్ని తెలుగులోకి అనువాదం కోసం శ్రీకారం చేపట్టివెయ్యి సంవత్సరాలైనా సందర్భంగా రాజమహేంద్రవరంలో ఈ తెలుగు మహాసభలు జరపడం ఆనందంగా ఉందన్నారు. తెలుగు భాషాభిమానులందరూ ఈ కార్యక్రమానికి హాజరుకావాలన్నారు. ఈ కార్యక్రమం దేవరపల్లి సహసంచాలకులు రాజకుమార్ ఇంట్లో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్ర సారస్వత పరిషత్ సహ సంచాలకులు బండి సూర్యప్రకాష్‌రావు, ఎంఎస్ చల్లారావు, చీమకుర్తి సత్యనారాయణ, కురం శ్రీనివాస్, దోబకుంట్ల రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి నుంచి అవార్డును అందుకుంటున్న అనంతరావు

అనంతరావుకు రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు

రాజమహేంద్రవరం : రాష్ట్ర విజిలెన్స్ కమిటీ సభ్యులు, కన్జ్యూమర్ వాయిస్ అధ్యక్షులు గొట్టిముక్కల అనంతరావుకు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ అవార్డు దక్కింది. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని ఆదివారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించారు. ఈ వేడుకల్లో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరావు చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును స్వీకరించారు. ప్రతి ఏడాది పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో వినియోగదారుల సేవల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఈ అవార్డులు అందిస్తుంది. ఈ కార్యక్రమంలో ఎపి ప్లానింగ్ బోర్డ్ చైర్మన్, ఎంఎల్ఎ మల్లాది విష్ణు, పౌరసరఫరాల శాఖ కమిషనర్ హెచ్.అరుణ్‌కుమార్, డైరెక్టర్ కె.సునీత, జిల్లా కమిషన్-2 అధ్యక్షులు చిరంజీవి, డిప్యూటీ డైరెక్టర్ పి.ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు స్పందన రద్దు

రాజమహేంద్రవరం రూరల్ : క్రిస్మస్ పండగ సందర్భంగా ప్రభుత్వ సెలవు దినం కావడంతో సోమవారం జరగాల్సిన స్పందన కార్యక్రమం రద్దు అయ్యిందని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత ఆదివారం ఒక ప్రకటలో పేర్కొన్నారు. జిల్లా, డివిజన్, మండల, సచివాలయ పరిధిలో జరిగే అన్ని స్పందన కార్యక్రమాలు రద్దు చేశామన్నారు. దీన్ని ప్రజలు గమనించాలని కోరారు.

కొవ్వొత్తులతో అంగన్‌వాడీల ర్యాలీ

ప్రజాశక్తి - యంత్రాంగం

సమస్యలు పరిష్కరించాలని, డిమాండ్లను నెరవేర్చాలని అంగన్‌వాడీలు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. సమ్మెలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. వీరు చేపట్టిన సమ్మె ఆదివారం నాటికి 13వ రోజుకు చేరింది. **రాజమహేంద్రవరంలో** పుష్కర ఘాట్ నుంచి గోకవరం బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహం కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.బేబీరాణి మాట్లాడారు. 13 రోజులుగా అంగన్‌వాడీలు వివిధ రూపాల్లో నిరసనలు తెలుపుతున్నా ప్రభుత్వంలో కదలిక లేకపోవడం శోచనీయమన్నారు. మహిళలను రోడ్లు పట్టుకు తిరిగేలా చేసిన జగన్ ప్రభుత్వానికి మహిళల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో తెలుస్తుందన్నారు. ఎన్నికల ముందు తెలంగాణ కంటే అదనంగా వేతనాలు ఇస్తానని చెప్పి ముఖ్యమంత్రి అయ్యాక ఇచ్చిన హామీని బుట్టదాఖలు చేశారన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకొచ్చి రాష్ట్రంలో లక్షలాదిగా ఉన్న స్కీం వర్కర్లను, మహిళలపై పనిభారం పెంచి ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. ఇప్పటివరకు పోరాటం శాంతియుతంగా సాగుతుందని, ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకపోతే క్రిస్మస్ తర్వాత పోరాటం తీవ్రతరం అవుతుందని హెచ్చరించారు. రాజమహేంద్రవరం ప్రాజెక్టు అధ్యక్షులు కె.శారద మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా అంగన్‌వాడీ నాయకులతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం తూతూ మంత్రంగా సెంటర్లు తాళాలు పగలగొట్టినా లబ్ధిదారులకు సేవలందించలేకపోతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవాలన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజులోవ, ఐద్వా జిల్లా అధ్యక్షులు జరీనాషరీఫ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎన్.రాజా మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి.అరుణ్, జిల్లా కమిటీ సభ్యులు బి.పవన్, ఎపి పేపర్ మిల్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు వై.రాము, సోమేశ్వరరావు, కోటేశ్వరరావు, సిఐటియు సీనియర్ నాయకులు టిఎస్.ప్రకాష్, ఐద్వా నాయకులు టి.సావిత్రి, విజయ, హేమలత, రామలక్ష్మి, సునీత,, విమల, అంగన్‌వాడీలు పాల్గొన్నారు. **సీతానగరంలో** తహశీల్దార్ కార్యాలయం వద్ద సమ్మె శిబిరం కొనసాగింది. కోరుకొండ సెక్టార్ సూపర్‌వైజర్ సుబ్బలక్ష్మి మాట్లాడారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అంగన్‌వాడీలకు న్యాయం చేయాలన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే అంగన్‌వాడీల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. ఇప్పటికే పలు ఉద్యోగ సంఘాలు, ప్రధాన రాజకీయ పార్టీలు తమకు మద్దతు తెలిపాయన్నారు. సాయంత్రం కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ మండల అధ్యక్షులు సిహెచ్.సువర్ణ, సెక్టార్ లీడర్లు సుభాషిణి, ఉమాదేవి, ప్రశాంతి, వెంకటలక్ష్మి, వెంకటేశ్వరి తదితరులు పాల్గొన్నారు. **దేవరపల్లిలో** అంగన్‌వాడీల సంఘీభావంగా లబ్ధిదారులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. నాయకులు కె.సత్యవతి, టిపి.లక్ష్మి మాట్లాడారు. సమస్య పరిష్కారానికి చొరవ చూపకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు. **పెరవలి** మండల పరిషత్ కార్యాలయం సమ్మె శిబిరం కొనసాగింది. ఈ శిబిరం నుంచి పెరవలి సెంటర్ వరకు జాతీయ రహదారి మీదుగా ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కార్యదర్శి కె.కృష్ణవేణి, సహాయ కార్యదర్శి బి.నాగవేణి, సెక్టార్ లీడర్స్ సిహెచ్.విశాలి, వి.నిర్మల, కన్యాకుమారి, ఎస్.రాణి, ఎన్.శాంతకుమారి, బి.రామలక్ష్మి, పి.లక్ష్మీదుర్గ పాల్గొన్నారు. **కడియం** మండలం దుళ్లలో అంగన్‌వాడీలు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. యూనియన్ రాజానగరం డివిజన్ ప్రధాన కార్యదర్శి సుజాత మాట్లాడారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. తెలంగాణలో ఇస్తున్న కనీస వేతనం ఆంధ్రలో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొండివైఖరిని వీడి సమస్యలను పరిష్కరించాలన్నారు. **గోకవరం** తహశీల్దార్ కార్యాలయం సమీపంలో అంగన్‌వాడీల చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం నాటికి 13వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు అన్నపూర్ణ మాట్లాడారు. సమ్మె చేపట్టి 13 రోజులైనా ప్రభుత్వంలో ఎటువంటి స్పందన లేకపోవడం దారుణమన్నారు. ఎటువంటి చర్చలు జరపకుండా ప్రభుత్వం మొండి వైఖరిని అవలంభిస్తుందన్నారు. డిమాండ్లను నెరవేర్చేవరకూ, సమస్యలను పరిష్కరించే వరకూ సమ్మె ఎన్ని రోజులైనా ఆపేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అధికార పార్టీ స్పందించకపోయినా అన్ని రాజకీయ పార్టీలు తమకు మద్దతుగా నిలిచాయని తెలిపారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేకుంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మాలతి, విజయ్‌కుమారి, భాస్కరం, ధర్మకుమారి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

కడియంలో...

గోకవరంలో...

రాజమహేంద్రవరంలో కొవ్వొత్తులతో అంగన్‌వాడీల నిరసన ప్రదర్శన

కార్టూ'నిజం'



నిరుద్యోగ దినోత్సవ శుభాకాంక్షలు సార్!!!

ప్రభుత్వాన్ని గద్దె దింపడమే జనసేన లక్ష్యం

ప్రజాశక్తి - గోపాలపురం

చెత్తపై పన్ను వేసిన ఈ చెత్త ప్రభుత్వాన్ని గద్దె దింపడమే జనసేన పార్టీ లక్ష్యమని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు అన్నారు. ఆదివారం గోపాలపురంలో కెఎస్.రెడ్డి ఫంక్షన్ హాల్లో నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశం గోపాలపురం నియోజకవర్గం ఇన్‌ఛార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు అధ్యక్షతన నిర్వహించారు. తొలుత పార్టీ కార్యాలయం నుంచి ఫంక్షన్ హాల్ వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పోలవరం ఇన్‌ఛార్జి చిర్రి బాలరాజు, చింతలపూడి ఇన్‌ఛార్జి మేక ఈశ్వరయ్య, కొవ్వూరు ఇన్‌ఛార్జి టివి.రామారావు, తణుకు ఇన్‌ఛార్జి వి.రామచంద్రరావు, రాష్ట్ర కార్యదర్శులు, జిల్లా కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సమావేశం ఉద్దేశించి వారు మాట్లాడుతూ కూటమిని గెలుపు వైపు నడిపించగల సత్తా జనసేన పార్టీకి ఉందన్నారు. ఇబ్బందుల్లో ఉన్న రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. జగన్ పాలనలో వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయన్నారు. ప్రభుత్వాన్ని గద్దె దింపడం కోసం జన సైనికులు పోరాట యోధులు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం నియోజవర్గ స్థాయిలో 20 మంది జనసేన పార్టీలోకి చేరారు. నాయకులు వారికి పార్టీ కండువాలు కప్పి వారిని ఆహ్వానించారు. వీరిలో విశ్రాంత జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు పప్పు రామారావు, ఆయన సతీమణి నాగమణి చేరారు. పార్టీకి రూ.25వేల విరాళం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఘంటసాల వెంకటలక్ష్మి, జిల్లా కార్యదర్శి కరటం సాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి, కార్యదర్శులు రవికుమార్, ఎంట్రపాటి రాజు, మధులత, అచ్యుత సత్యనారాయణ, నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు కాట్నం గణేష్, పోల్నాటి రాజేంద్ర, దాకవరకు నరసింహారావు, చోడసాని బాపిరాజు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పేద విద్యార్థికి మానవతా సాయం

ప్రజాశక్తి - గోపాలపురం

ఆపదలో ఉన్న నిరుపేదలు, అభాగ్యులకు తమ వంతు సాయం చేసేందుకు మానవత ధ్యేయమని మండల అధ్యక్షులు ముప్పన కృపావరప్రసాద్‌రెడ్డి అన్నారు. ఆదివారం మానవతా మండల అధ్యక్షులు కప వరప్రసాద్ మాట్లాడుతూ మండలంలోని వెంకటాయపాలెం గ్రామానికి చెందిన మైనం గోపాలకష్ణ చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. ఆ విద్యార్థికి చేతికి ఆపరేషన్ చేయించడానికి మానవతా సంస్థ ఆర్థిక సాయాన్ని అందించింది. మానవతా సంస్థ అధ్యక్షులు మాట్లాడుతూ మానవతా సంస్థ అధినేత గౌరవ రామచంద్రారెడ్డి ఆశయాల మేరకు ఆపదలో ఉన్నవారి సాయం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం మానవతా మండల కన్వీనర్ నెల్లి చంద్రశేఖర్, ఈసీ మెంబర్ కుక్కల కీర్తి కుమార్, మాజీ అధ్యక్షులు బూసి మురళి, సిఆర్పి కొయ్య నాగరాజు, పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న ఆర్‌ఏఓ మునిస్వామి,ఇతరులు)

5వ రోజుకు ఎస్ఎస్ఎ ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె ఆదివారం నాటికి ఐదో రోజుకు చేరింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. పాదయాత్రలో జగన్ ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ సిబ్బందిని రెగ్యులర్ చేయాలన్నారు. ఆర్ట్, క్రాఫ్ట్, పిఇటి పార్ట్ టైం అనే పదాన్ని తొలగించి ఫుల్ టైం ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కనీస వేతనం అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ తీరుతో పండుగ పూటా పస్తులు ఉండాల్సి వస్తుందన్నారు. సెలవు రోజునా ఆయన సమ్మె శిబిరంలో పాల్గొన్నారు. వీరి సమ్మెకు ఎంఇఒల సంఘం నాయకులు తులసీదాస్ మద్దతు తెలిపారు.

నేరాలు ఘోరాలు

గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం పట్టణం గాంధీనగర్ కు చెందిన కుంపట్ల లక్ష్మణ నరసింహారావు(63) ప్రమాదవసాత్తు ఇటీవల మొదటి అంతస్తు నుంచి పడిపోయాడు. గతంలో ఎలక్ట్రీషియన్‌గా పనిచేసిన ఆయన కాకినాడ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ ఆదివారం మరణించారు. అతని ఇంటి వెనుక వైపు ఉన్న భవనంలోని 1వ అంతస్తులో సీతాఫలం కోస్తుండగా ప్రమాదవశాత్తు భవనంపై నుంచి కిందపడి తలపై తీవ్ర రక్తస్రావమైంది. వెంటనే అతడిని చికిత్స నిమిత్తం అమలాపురంలోని శ్రీనిధి ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కాకినాడలోని మెడికోవర్ ఆసుపత్రిలో చేర్పించారు. పట్టణ పోలీస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

స్తంభాన్ని ఢీకొన్న ట్రావెల్ బస్సు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోయి రోడ్డు పక్కనే ఉన్న విద్యుత్‌స్తంభాన్ని ట్రావెల్ బస్సు ఆదివారం ఢీకొంది. వివరాలు ఇవి.. విశాఖపట్నం. గాజువాక స్టీల్ ప్లాంట్ వాసులు విహార యాత్రకు బయలుదేరారు. ఈ నేపథ్యంలో ఆదివారం మధ్యాహ్నం మండలంలోర్యాలీ జగన్మోహిని కేశవ స్వామిని దర్శించుకునేందుకు వచ్చారు. ఈ సమయంలో ఎదురుగా వస్తున్న లారీకి సైడ్ ఇచ్చేందుకు రోడ్డుకి సైడ్‌కి బస్సు వచ్చింది. అయితే అక్కడ ట్రాన్స్‌ఫార్మర్ పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని బస్సు ఢీకొంది. దీంతో స్తంభ విరిగిపోయి 33 కెవి.వైర్లు తెగిపడి బస్సును తాకాయి. దీంతో మంటలు చెలరేగడంతో బస్సులో ఉన్నవారు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. ఈ సమయంలో విద్యుత్ సరఫరా అయ్యే ఇన్‌పుట్ వైరు తెగిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. బస్సులో ఉన్న 50 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు.

పేకాడుతున్న నలుగురు అరెస్టు

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

మండలంలోని వేట్లపాలెం గ్రామం మంగయ్యమ్మ కాలనీలో పేకాట శిబిరంపై దాడి చేసి నలుగురిని అరెస్ట్ చేయడంతోపాటు వారి నుంచి రూ.23,070 నగదు స్వాధీనం చేసుకున్నట్లు సామర్లకోట సిఐ సురేష్ చెప్పారు. రాబడిన సమాచారం మేరకు ఆదివారం వేకువజామున తన సిబ్బందితో కలిసి ఆకస్మికదాడులు నిర్వహించి వారిని అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరిని సోమవారం కోర్టుకు తరలిస్తామన్నారు.

ప్రమాదానికి గురైన లారీ

పంటబోదెలోకి దూసుకెళ్లిన లారీ

ప్రజాశక్తి - గోపాలపురం

నేషనల్ హైవేపై వెళుతున్న లారీ అదుపుతప్పి పంట బోదెలోకి దూసుకుపోయింది. ఈ ఘటన ఆదివారం తెల్లవారుజామున కరిచర్లగూడెం శివారులో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం విశాఖ నుంచి నాగపూర్‌కు ఐరన్ లోడ్‌లో లారీ వెళ్తోంది. లారీ మండలంలోని కరిచర్లగూడెం శివారు ఓంకార్ ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ సమీపానికి వచ్చేసరికి అదుపుతప్పి పంట కాలువలోకి దూసుకెళ్లి బోల్తాపడింది. ఈ ఘటనలో లారీ క్యాబిన్ నుజ్జునుజ్జు అయ్యింది. డ్రైవర్ కేబిన్‌లోనే ఇరుక్కుపోయాడు. సుమారు మూడు గంటల పాటు అవస్థలు పడ్డాడు. పోలీసులు అతన్ని కాపాడి 108లో గోపాలపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అక్కడ నుంచి రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లాడు. కేబిన్‌లో డ్రైవర్‌తో పాటూ మరో ఇద్దరు ఉన్నారు. వారు గాయాలతో బయటపడ్డారు.

వెంకటేశ్వరరావుకు పితృవియోగం

ప్రజాశక్తి - మామిడికుదురు

మామిడికుదురు మండల ప్రజాశక్తి విలేకరి ఏడిద వెంకటేశ్వరరావుకు పితృవియోగం కలిగింది. ఆయన తండ్రి ఏడిద సత్యనారాయణమూర్తి(92) శనివారం రాత్రి మృతి చెందారు. ఆయన మృతికి ప్రజాశక్తి రాజమహేంద్రవరం ఎడిషన్ మేనేజర్ డి.శ్రీనివాసరావు, జిల్లా కన్వీనర్ ఎన్.పావనమూర్తి, డెస్క్ ఇన్‌ఛార్జి ఎస్.విశ్వనాథ్ సంతాపం తెలిపారు. అలాగే మండలంలోని వివిధ పత్రికల విలేకర్లు, పలువురు నాయకులు సత్యనారాయణమూర్తి మృతికి సంతాపం తెలిపారు.

విద్యుదాఘాతంతో భవన నిర్మాణ కార్మికుడు మృతి

ప్రజాశక్తి - కడియం

విద్యుదాఘాతంతో భవన నిర్మాణ కార్మికుడు మతి చెందిన ఘటన శనివారం మండలం లోని కడియపుసావరంలో చోటు చేసుకుంది. కడియం పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని దుళ్లకు చెందిన పిచ్చుక వీరనాగవరప్రసాద్(29) తాపీ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కడియపుసావరంలో ఇంటి నిర్మాణ పనుల్లో భాగంగా ఇనుప ఊచను పైకి ఎత్తుతుండగా సమీపాన గల విద్యుత్ తీగలకు తాకింది. దీంతో విద్యుదాఘాతానికి గురైన ప్రసాద్ కుప్పకూలిపోయాడు. వెంటనే అతన్ని కడియం సిహెచ్‌సికి తరలించారు. అప్పటికే ప్రసాద్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వఆసుపత్రికి తరలించారు. మతుడికి భార్య ఇద్దరు చిన్నారులు ఉన్నారు. మతుడి తండ్రి పిచ్చుక వీరభద్రరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

27న అన్న సమారాధన

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు మెయిన్ సెంటర్లో శ్రీవల్లి సుబ్రహ్మణ్య స్వామి ప్రాంగణంలో భక్తులు ఆర్థిక సహకారంతో 27వ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిటీ నిర్వాహకులు ఆళ్ల హరిబాబు తెలిపారు. ఈ అన్న సమారాధన కార్యక్రమంలో చాగల్లు నేలటూరు మీనానగరం చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొనున్నారు.

గోరుముద్దలో పురుగులు

పర్యవేక్షణ లేకే అంటున్న తల్లిదండ్రులు

ప్రజాశక్తి -గోకవరం

మండలంలోని రంపఎర్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మధ్యాహ్న భోజనంలో పురుగులు వస్తున్నట్లు విద్యార్థులు చెబుతున్నారు. పర్యవేక్షణ లేకనే నాసిరకం భోజనం పెడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. ఈ పాఠశాలలో సుమారు 400 మంది విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారు. డిసెంబర్ 16న శనివారం విద్యార్థులు భోజనంలో భోజనంలో పురుగులు వచ్చాయని విద్యార్థులు తెలిపారు. ఈ విషయాన్ని ఉపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లినట్లు వారు తెలిపారు. తరచూ ఇటువంటి ఘటనలు జరుగుతున్నా పట్టించుకోవట్లేదని విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు. మధ్యాహ్న భోజనంపై ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల రాణి సరైన పర్యవేక్షణ చేయట్లేదని వారు ఆరోపిస్తున్నారు. ఆమెను సైతం ప్రశ్నించారు. విషయం తెలుసుకున్న మండల విద్యాశాఖ అధికారులు బి.గౌరమ్మ, చిమ్మరాజు దొర పాఠశాలకు వచ్చి విద్యార్థులు తల్లిదండ్రులు, గ్రామ పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడారు. వండిన భోజనాలున పర్యవేక్షించిన దాఖలాలు లేవని పలువురు ఈ సమాశంలో ప్రస్తావించారు. నాసిరకంగా ఉండటం పురుగులు రావడంతో సగానికిపైగా విద్యార్థులు భోజనం చేయట్లేదని వారు తెలిపారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ భోజనంలో పురుగులు రావడం వాస్తవమన్నారు. దీనిపై విద్యార్థులు తనకు ఫిర్యాదు చేశారని, కార్మికులన ఈ విషయమై మందలించామని తెలిపారు. ఇదే విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఈ నేపథ్యంలోనే మండల విద్యాశాఖ అధికారులు గ్రామ పెద్దలు విద్యార్థులు తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారన్నారు. ఈ సమావేశంలో విద్యార్థులు తల్లిదండ్రుల ఆదేశాల మేరకు వంట కార్మికులను మార్పు చేస్తామన్నారు.

పర్యవేక్షణ లేదు

పాఠశాలలో వంటలపై సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల వంట కార్మికులు కుళ్లిన కూరగాయలు, బియ్యంలో వ్యర్థ పదార్థాలు చూడకుండా వంటలు చేస్తున్నారు. వారికి అందించే వంట సామగ్రి కూడా నాసిరకంగా ఉంటుంది. భోజనం సక్రమంగా లేకపోవడం వల్లే విద్యార్థులు భోజనం చేయట్లేదు. దీనిపై ఉన్నతాధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పర్యవేక్షణ ముఖ్యం అన్నారు.

- వల్లేపల్లి శ్రీను, విద్యార్థి తండ్రి, రంపఎర్రంపాలెం.

ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు అవసరం

ప్రజాశక్తి- కడియం

ఆరోగ్య విషయంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, జీవన విధానంలో మార్పులు కారణంగానే అనేక రోగాలు మనిషిని చుట్టుముడుతున్నాయని వైసిపి రాజమహేంద్రవరం రూరల్ కో-ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ అన్నారు. వైసిపి రూరల్ సోషల్ మీడియా కో-కన్వీనర్ సాకా సురేష్ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం కడియంలో బొల్లినేని హాస్పిటల్, సాయిరాం డెంటల్ హాస్పిటల్, ఇంప్లాంట్ సెంటర్ సంయుక్తంగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. దీన్ని చందన ప్రారంభించి మాట్లాడారు. సురేష్ గత కొన్నేళ్లుగా పుట్టినరోజున ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు సేవలందించడం అభినందనీయమన్నార. ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తొలుత సురేష్ పుట్టిన రోజు కేక్‌ను కట్ చేసి పంచారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గిరజాల బాబు, స్టాలిన్, తాడాల చక్రవర్తి, బట్టు చిన్ని, దాసరి శేషగిరి, కామేష్, పుట్టుకూరి శైలజ, గుత్తుల వాసు, సర్కార్ భాషా, కుసునూరి బాబులు, తిరుమలశెట్టి శ్రీను, దంగుడుబియ్యం మూర్తి, బొల్లినేని హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య శిబిరంలో మందులు అందిస్తున్న చందన నాగేశ్వర్

పెరుగుతున్న చలి తీవ్రత

ప్రజాశక్తి - పెరవలి

మండలంలో చలితీవ్ర రోజురోజుకూ పెరుగుతోంది. గోదావరి పరివాహక ప్రాంతం కావడంతో చలి తీవ్రత మరింత ఎక్కువగా ఉంది. రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు సైతం 30 డిగ్రీలు మించట్లేదు. రాత్రి సమయాల్లో ఈ 18డిగ్రీల నుంచి 22 డిగ్రీల మధ్యలో నమోదవుతున్నాయి. దీంతో చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చలినుంచి ఉపశమనం పొందేందుకు చలి మంటలు వేసుకుంటున్నారు. ఇదే సమయంలో సీజనల్ వ్యాధులు ప్రజలు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. దగ్గు, జలుబు, ఆయాసం చర్మ సంబంధ తదితర సమస్యలతో బాధపడుతున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగుల్లో వృద్ధులు, చిన్నారులే ఎక్కువగా ఉంటున్నారు. పెరవలి, కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ప్రతి రోజూ 80 నుంచి 90 మంది ఈ రుగ్మలతో వస్తున్నారు.

తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

శీతాకాలం ఫ్రిడ్జ్‌లో నిల్వ ఉంచిన చల్లటి పదార్థాలు తినరాదు. వేడిగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలి. కాచిన నీరు తాగాలి. చలికాలంలో నీరు ఎక్కువ తాగటం వల్ల తరచు మూత్రం వస్తుందని, ఎక్కువ మంది నీరు తాగడం మానేస్తారు. ఇది తప్పు. మంచినీరు ఎక్కువ తాగటం వల్ల లోపల పేరుకుపోయిన కఫం బయటకు వస్తుంది. కోవిడ్ కూడా ప్రబలుతున్న నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలి. పరిసరాలు శుభ్రత, వ్యక్తిగత శుభ్రత పాటించాలి. మాస్కులు తప్పనిసరిగా వాడాలి.

- ఎహెచ్. విజయ్ కుమార్, వైద్యులు, పెరవలి

యానాం వార్తలు

నేడు యానాంలో పర్యటించనున్న కేంద్రమంత్రి

ప్రజాశక్తి - యానాం

కేంద్ర సంక్షేమ పథకాలను ప్రచారం చేసేందుకు వికసిత్ భారత్ సంకల్పయాత్రలో కేంద్రమంత్రి మురుగన్, పుదుచ్చేరి రాజ్యసభ సభ్యులు సెల్వ గణపతి, పుదుచ్చేరి స్పీకర్ ఆర్ సెల్వం, పుదుచ్చేరి కలెక్టర్ వల్లవన్‌లు పాల్గొనున్నట్లు ఆర్ఎఒ మునిస్వామి తెలిపారు. సోమవారం యానంలో పర్యటించి పలు కార్యక్రమాలలో పాల్గొంటారని తెలిపారు. స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ఆధ్వర్యంలో స్థానిక ఫెర్రీ రోడ్లో ఉన్న జివిఎస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న సభలో పుదుచ్చేరి నుంచి వచ్చే ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు.

నివాళులర్పిస్తున్న ఆర్ఏఓ మునిస్వామి,ఇతరులు

రామస్వామికి ఘన నివాళి

ప్రజాశక్తి - యానాం

పెరియార్ ఇవి రామస్వామి వర్ధంతిని సమాచార శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఫెర్రీ రోడ్‌లో ఉన్న ఆయన విగ్రహానికి ఆర్ఎఒ మునిస్వామి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ కమిషనర్ ఖండవల్లి రామకృష్ణ, ఎఎస్ఐ రమణమూర్తి, కెఎల్‌వి ప్రసాద్, కానిస్టేబుల్ మారేళ్ల ఆది తదితరులు పాల్గొన్నారు.

ఇవ్వల రాంబాబుకు పితృవియోగం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

యుటిఎఫ్ తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షులు ఇవ్వల రాంబాబుకు పితృవియోగం కలిగింది. ఆయన తండ్రి ఇవ్వల తాతారావు(86) ఆదివారం తేతలిలోని ఆయన స్వగృహంలో మృతి చెందారు. ఆయనకు, భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు రాంబాబు యుటిఎఫ్ తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షులుగా ఉన్నారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ ఉండ్రాజవరం మండల అధ్యక్షులు కుంకట్ల వెంకటరత్నం, ప్రధాన కార్యదర్శి బి.రామారావు, గౌరవ అధ్యక్షులు ఎస్.లక్ష్మీనారాయణ, కోశాధికారి కె.రామకృష్ణ తదితరులు రాంబాబును పరామర్శించి సంతాపం తెలిపారు.

పేదలకు సాయం చేయడమే లక్ష్యం

ప్రజాశక్తి - చాగల్లు

కొవ్వూరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పేదలకు తమ వంతు సాయం అందించడమే లక్ష్యమని మల్లిపూడి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి మల్లిపూడి ధనరాజు తెలిపారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం చాగల్లు మండలం, చిక్కాల, చిక్కాలపాలెం గ్రామాల్లో 15 నిరుపేద కుటుంబాలకు 15 కేజీల చొప్పున బియ్యాన్ని అందించారు. సర్పంచ్ కొయ్యా మణి, ఎంపిటిసి సభ్యులు పెదపాటి రాజు, పిల్లి తిరుమలరావు, గ్రామస్తులు కోడి యెస్సయ్యా, నూతంగి బాబురావు ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్ దుర్గ, సుబ్బలక్ష్మి, గ్రామస్తులు మడతల నాగేశ్వరావు, శ్రీను, బాలకృష్ణ, పాల వెంకటకృష్ణ, వడ్డి రామకృష్ణ, పండు, పెద్దిరాజు, వి.చిన్న తదితరులు పాల్గొన్నారు.

'నాగజాతీయుల మాతృభాష ఏది' గ్రంథం ఆవిష్కరణ

ప్రజాశక్తి - కాకినాడ

భారతీయ బౌద్ధ మహా సభ (బిఎస్ఐ) కాకినాడ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగిన బౌద్ధ సదస్సులో ప్రముఖ పరిశోధనాత్మక రచయిత వజ్రపు సాంబమూర్తి రచించిన 'నాగజాతీయుల మాతృభాష ఏది' అనే గ్రంథాన్ని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చల్లపల్లి స్వరూపరాణి ఆవిష్కరించారు. గ్రంథాన్ని సంక్షిప్త పరిచయం చేశారు. డాక్టర్ వైఎస్ఆర్ వైద్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె.బాబ్జి, స్నేహ హాస్పిటల్ అధినేత డాక్టర్ రామ్ స్వరూప్‌జవహర్, ఎ.రామేశ్వర రావు, జనచైతన్య మండలి వ్యవస్థాపకులు పెయ్యల పావన్‌ప్రసాద్, బిఎస్ఐ అధ్యక్షులు జీ.శ్రీరాములు, ట్రెజరర్ పి.రాంప్రసాద్, మనిసింగ్, సాంబమూర్తి కుమార్తె అనిల, శరత్ బాబు, బొజ్జా అశోక్ తదితరులు ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న స్వరూపరాణి తదితరులు

'ముసలమ్మ'ను దర్శించుకున్న 'కుందుల'

ప్రజాశక్తి - పెరవలి

మండలంలోని ఊసుల మర్రులో ముసలమ్మ అమ్మవారిని టిడిపి సీనియర్ నాయకులు కుందుల వీరవెంకటసత్యనారాయణ ఆదివారం సందర్శించుకున్నారు. నూతనంగా నిర్మించిన దేవాలయ ప్రారంభోత్సవానికి ఆయన హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట అనపర్తి వెంకట నారాయణ, టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్, ఇతర నాయకులు

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

-ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్ పిలుపు

ప్రజాశక్తి - కాకినాడ

డిసెంబర్ 27, 28, 29 తేదీల్లో కాకినాడలో జరుగుతున్న భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఎపి 24వ రాష్ట్ర మహాసభలను జయ ప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కె.ప్రసన్నకుమార్ పిలుపునిచ్చారు. నగరంలోని అంబేద్కర్ భవన్ వద్ద ఆదివారం రాష్ట్ర మహాసభల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడం కోసం విద్యా రంగంలో ఉన్న సమస్య లు పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో ఉన్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమాలను రూపొందించుకోవడం కోసం ఈ మహాసభలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ మహాసభలకు ఎస్ఎఫ్ ఐ జాతీయ నాయకులు, పిడిఎఫ్ ఎంఎల్‌సిలు కెఎస్. లక్ష్మణ్ రావు, ఇళ్ళ వెంకటేశ్వరరావు, మాజీ ఎంఎల్‌సి విఠలపు బాలసుబ్రహ్మణ్యం పాల్గొంటారని తెలిపారు. ఈ మహాసభల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా, వ్యతిరేక విధానాలను చర్చిస్తామని, ఈ మహాసభలో వచ్చే రెండు ఏళ్ళ కాలంలో ప్రభుత్వ విద్యా పరిరక్షణ కోసం ఏ కార్య క్రమాలు నిర్వహించాలనే అంశాలపై చర్చించి భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకుంటామన్నారు. ఈ మహా సభ కాకినాడ నగరంలో నిర్వహించడం అభినంద నీయమన్నారు. ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా కార్యదర్శి ఎం.గంగాసూరిబాబు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ ఆంధ్రప్రదేశ్ 24వ రాష్ట్ర మహాసభలకు అల్లూరి సీతారామరాజు చదివిన నగరం, పేద విద్యార్థులకు చదువు అందించడం కోసం తమ ఆస్తిని మొత్తాన్ని విద్యకు దానం చేసిన మల్లాడి సత్యలింగ నాయకర్, పిఠాపురం రాజా స్ఫూర్తితో కాకినాడలో మహాసభలు నిర్వహించడం చారిత్రాత్మక ఘట్ట మన్నారు. ఈ మహా సభలు జయప్రదం చేయడం కోసం జిల్లాలో ఉన్న విద్యావేత్తలు, ప్రముఖులు, రాజ కీయనేతలు, విద్యా ర్థులు, విద్యారంగ శ్రేయోభిలాషులు సహకరించాలని కోరారు. ఈ మహాసభ జయప్రదం కోసం తమ వంతు పాత్ర పోషించాలని కాకినాడ జిల్లా విద్యార్థి లోకాన్ని కోరారు. ఈ మహాసభలు అనంతరం 29వ తేదీ మధ్యాహ్నం ఆనంద్ భారతి గ్రౌండ్ నుంచి మేక్లారిన్ గ్రౌండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, బహిరంగ సభ నిర్వహిస్తామని ఈ బహిరంగ సభకు, ర్యాలీకి విద్యార్థులు అందరూ తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.రాజా, జిల్లా అధ్యక్షులు వరహాలు, జిల్లా నాయకుల శ్రీకాంత్, వాసు, సాహిత్, గోపాలకృష్ణ వెంకటేశ్, ఆదర్శ కార్తీక్, జయరాం, రాజేష్, మణికంఠ, సాహిత్, లోవతల్లి, అమృత, మానస, భవాని, హేమ పాల్గొన్నారు.

యోగాపై శిక్షణ

ప్రజాశక్తి-మండపేట

స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఫంక్షన్ హాల్లో ఆడుదాం ఆంధ్రాలో కార్యక్రమంలో భాగంగా యోగా కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ టి.రామ్ కుమార్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి ముఖ్యఅతిథిగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండపేట పట్టణానికి చెందిన యోగా గురువులు శ్రీనివాస్ యోగా ఆసనాలు, వ్యాయామాలు పట్ల అవగాహన కలిగించి శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ ఎఇలు కెవివి.సత్యనారాయణ, పవన్, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

300 మందికి దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి-కొత్తపేట

ముక్కోటి ఏకాదశి, ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవ పురస్కరించుకుని రాకుర్తి వారిపాలెం గ్రామంలో అదే గ్రామానికి చెందిన కురస నాగభూషణం(చిన్న) దంపతులు ఆదివారం ఉదయం హనుమద్ వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నసమారాధన నిర్వహించారు. ముందుగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొత్తపేట నియోజ కవర్గ ఇన్చార్జ్ బండారు సత్యానందరావు ని ముఖ్య అతిథులుగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా 300 దుప్పట్లను ఆయన చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు బి.వెంకట కుమార్, మాజీ సర్పంచ్‌లు సరేళ్ళ సరిత, జక్కంశెట్టి చంటి, ఎంపిటిసి సభ్యుడు రెడ్డి శ్రీనివాస్, టిడిపి మండల అధ్యక్షుడు కంఠంశెట్టి శ్రీనివాసరావు, ముత్యాల బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్‌పిఎస్ అధికార ప్రతినిధిగా రాజేష్

ప్రజాశక్తి-మామిడికుదురు

ఎమ్ఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కష్ణ మాదిగ ఆదేశాల మేరకు కొత్తపేట మండలం ఖండ్రిగలో జరిగిన సమావేశంలో నేదునూరి రాజేష్ మాదిగను ఎమ్ఆర్‌పిఎస్ జిల్లా అధికార ప్రతినిధిగా ఎన్నుకున్నారు. మామిడికుదురు మండలం పెదపట్నం రాజేష్ స్వగ్రామం. ఆయన ఎన్నికపై పలువురు ఎమ్ఆర్‌పిఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.

ఒరిజినల్ దస్తావేజు పోయినది

తూర్పు గోదావరి జిల్లా తాళ్ళపూడి మండలం మలకపల్లి గ్రామ కాపురస్తుడైన కొడమంచిలి బోబ్ గారి కుమారుడైన విజయ్ కుమార్ అను నా పేరున ది. 30-03-2013 తేదీన నా తండ్రి గారు తాళ్ళపూడి మండలం వేగేశ్వరపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోన 936/2013తో రిజిస్టర్ చేయించిన ఒరిజినల్ దస్తావేజు తీసుకొని ది. 18-12-2023వ తేదీన తాళ్ళపూడి లో గల స్టేట్ బ్యాంకుకు వెళ్ళు చుండగా మార్గమధ్యలో పడిపోయినది. ఈ దస్తావేజు దొరికినవారు క్రింది చిరునామాకు సమాచారం అందించవలసిందిగా కోరుచున్నాము.

కొడమంచిలి విజయ్ కుమార్,
తండ్రి బోబ్, డోర్ నెం: 5/82,
మలకపల్లి. సెల్: 9948582229

మాజీ ఎంపీ కుమార్తె సత్యశ్రీ టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-అమలాపురం/ ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తం మండలం గోపవరానికి చెందిన అమలాపురం మాజీ ఎంపీ అయితాబత్తుల బుచ్చి మహేశ్వరరావు పెద్ద కుమార్తె పాము సత్యశ్రీ ఆదివారం మంగళగిరిలో టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరారు. ఆమె పి గన్నవరం నియోజకవర్గం అసెంబ్లీ టీడీపీ టికెట్ ఆశిస్తున్నట్లు సమాచారం. ఆమె భర్త సంపత్ ఐఎఎస్ అధికారి. ప్రస్తుతం మేఘాలయ రాష్ట్ర హెల్త్ చీఫ్ సెక్రటరీగా పనిచేస్తున్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపిని బలోపేతం చేసి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా చంద్రబాబు సూచించినట్లు సత్యశ్రీ తెలిపారు. కార్యక్రమంలో బుచ్చి మహేశ్వరరావు తో పాటు పార్టీ నాయకులు అచ్చెం నాయుడు, రెడ్డి సుబ్రహ్మణ్యం, మాజీ ఎంఎల్ఎలు అయితాబత్తుల ఆనందరావు, బండారు సత్యానందరావు తదితరులు ఉన్నారు.

చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన సత్యశ్రీ

IN THE COURT OF I ADDL. SENIOR CIVIL JUDGE: KAKINADA

I.P.NO.42/2023

Between:

Kadiyala Nagavalli, W/o. Khaja Mohammad Najeeruddin, D/o. Kadiyala Ganni Raju, aged 46 years, D.No.11-141, Drivers Colony, Toorangi Village, Kakinada Rural Mandal ...Petitioner

And

B.B.N. Singh & 4 Others ...Respondents

To Respondents:

1) **B.B.N. Singh**, S/o. Subbu Singh, aged 58 yrs., D.No.57-7-18, Nookalamma Gudi Veedhi, Opp. Jagannaickpur, Kakinada Urban.

2) **Jami Santhi Raju**, S/o. Satyanarayana, aged 43 yrs., D.No.11-137, Pagadalapeta, Yanam Road, Toorangi, Kakinada Rural.

3) **Geddada Durga Devi**, W/o. Srinivas, aged 42 yrs., D.No.2-285, Road No.14, Adarsha Nagar, Cheediga Village, Kakinada Rural.

4) **Osupalli Danayya**, S/o. late Danayya, aged 50 yrs., D.No.11-316, Pagadalapeta, Toorangi Village, Kakinada Rural.

5) **Vitthanala Satyanarayana**, S/o. Achharao, aged 56 yrs., D.No.1-5, Ramalayam Street, P.Venkatapuram, Panduru.

పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్ తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుచూ పై కోర్టువారి ఎదుట పిటిషన్ దాఖలు చేసి యున్నారు. కావున సదరు పిటిషన్‌లో చూపించిన రెస్పాండెంట్స్ మరియు ఇతర బాకీదారులు ఎవరైనా ఉన్నచో పై శ్రీ కోర్టువారి ఎదుట ది.**02-01-2024** తేదీన ఉదయం **10.30** ని॥లకు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్నచో తెలియపరచుకొనవలెను.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

K.V.V.S.N.MURTHY
V. PAVANI, Advocate
D.No.52-1-66, Narasimha Road
Near Annammaghati Centre
Jagannaickpur, Kakinada - 2
Cell: 9949394515

మహారాజశ్రీ 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

I.A.546/2023 in O.S.94/2015

Between:

Darbe Sundar ...*Petitioner/Plaintiff*

And

Jetty Annapurna And Others ...*Respondents/Defendants*

To.

Kola Satya Gowri,
D/o.Late Satyanarayana, R/o.D.No. 45-44-17, Ambedkar Nagar, Rajamahendravaram, E.G.Dist.
...*6th Respondent/Defendant*

పై నంబరు గ్రంథములో 6వ రెస్పాండెంటు / ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు / నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పవేయుచున్నారు. కావున **ది.09-01-2024 సం॥రం తేదీన ఉదయం గం.10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని ప్లీడరు ద్వారా గాని హాజరు అయ్యి సదరు పై గ్రంథములో మీ ఆక్షేపణలను తెలుపుకోగలరు. లేనిఎడల సదరు గ్రంథము మీకు పరోక్షముగా శ్రీకోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

జి.ఎస్.ఎస్.మురళీమోహన్
రాజమండ్రి **జి.వి.రామలక్ష్మి,** అడ్వకేట్స్
25-12-2023 రాజమండ్రి.

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.A.94/2023, E.P.64/2017
O.S.263/2012

Between:

పిటీషనరు / DHr :
శ్రీ విజయదుర్గ ఫైనాన్స్, నిడదవోలు.
Rep by its మేనేజింగ్ పార్టనర్,
శ్రీ కొణిజేటి వెంకట సుబ్బారావు,
S/o.బాలకొండయ్య, హిందు, పురుషుడు బిజనెస్, R/o.D.No.7-1-5/1, గణపతి సెంటర్, నిడదవోలు, తూ.గో.జిల్లా NDDJCJC Limits.

Vs

రెస్పాండెంట్లు / JDrs :
1.గుంటూరు సామ్రాజ్యం
2.గుంటూరు సత్యనారాయణరెడ్డి
3.గుంటూరు శ్రీనివాసులు రెడ్డి
4.గుంటూరు తిరుమలరెడ్డి

To.
4వ రెస్పాండెంటు: గుంటూరు తిరుమలరెడ్డి, S/o.సత్యనారాయణరెడ్డి, ప్రైవేటు ఎంప్లాయి, కుమ్మర్ల వీధి, నిడదవోలు, నిడదవోలు మండలం, తూ.గో.జిల్లా.

పై నెంబరు పిటిషనులో చనిపోయిన 1వ రెస్పాండెంటు స్థానే ఆమె వారసులుగా 4వ రెస్పాండెంటుకు శ్రీకోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ 4వ రెస్పాండెంటు నోటీసు తీసుకొని ఉండలేదు. కాబట్టి పై నెంబరు పిటిషనులో 4వ రెస్పాండెంటుకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్ననూ పై కోర్టు వారి ఎదుట ది.**4-1-2024** తేదీన ఉదయం గం.10.30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున పిటిషను తీర్మానించ బడునని యందుమూలముగా మీకు తెలయజేయడమైనది.

ఎస్.సుబ్బారావు
కొవ్వూరు. అడ్వకేట్, కొవ్వూరు.
తేది.18-12-23 సెల్: 9492917811

IN THE COURT OF THE VI ADDL. DISTRICT JUDGE :: KAKINADA

G.O.P. No. 77 / 2023

(Being Minor, rep. by their mother and natural gaurdian **Smt. Srungavarapu Vijay Krishna**)

Between:

Smt. Srungavarapu Vijaya Krishna, W/o. Late Ravi Kumar, aged 44 yrs., Housewife, D.No.5-15-55/1, Ward No.16, Durgadas Street, Tuni - 533401, Kakinada District

(In the matter of minors

(1) Srungavarapu Divyans, S/o. Late Ravi Kumar, aged 16 yrs., Student, D.No.5-15-55/1, Ward No.16, Durgadas Street, Tuni - 533401, Kakinada District

(2) Kum. Srungavarapu Sai Dharan, D/o. Late Ravi Kumar, aged 14 yrs., Student D.No.5-15-55/1, Ward No.16, Durgadas Street, Tuni - 533401, Kakinada District ...Petitioner

and

Nil ...Resondent

పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్ గారి కుమారుడు మరియు కమార్తె (1) Srungavarapu Divyans, (2) Srungavarapu Sai Dharan మైనర్లు అయినందున పిటిషనర్ Smt. Srungavarapu Vijaya Krishna గార్డియన్ అయి ఉండి, సదరు మైనర్లకు చదువు మరియు ఇతర ఖర్చుల నిమిత్తం ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిలో 2/4వ వంతు అమ్ముట కొరకై 3వ పార్టీ అత్తిలి శ్రీరామ్, S/o. ప్రభాకర రావు గారు కొనుగోలు చేయుటకు ముందుకు వచ్చి అగ్రిమెంటు కుదుర్చుకొని యున్నందున పై కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. కావున పైన తెల్పిన ఆస్థి విక్రయం గురించి ఎవరికైనా, ఏ విధమైన ఆక్షేపణలు లేదా అభ్యంతరములు ఉన్న యెడల ది.**11-01-2024** తేదీకి పైన తెల్పిన కోర్టులో ఉదయం **10.30** ని॥లకు హాజరయి ఆక్షేపణలు తెలియ జేయవలెను.

SCHEDULE: Kakinada District, Kakinada Rural Mandal, Samalkota Sub-Registry, Thimmapuram Grampanchayat, Thimmapuram Village, vacant site to an extent of 308 sq.yds. or 258.72 sq.mtrs., covered by R.S. No.346/3 & Patta No.411, bounded and measured as follows:

East: 41.6 ft. - Land of Jiyyana Subbayamma & others, **West:** 44.6 ft. - Land of Sunkara Venkata Ramana (Road), **South:** 64½ ft - Site sold by vendor to Srungarapu Srinivasu, **North:** 64½ ft - Layout Plots in L.P. No. 34/98. Within the above said boundaries, common ways, water sources with all easementary rights etc.

వేగుళ్ళ వెంకటరమణ మూర్తి,
వేగుళ్ళ భువనేశ్వరి, అడ్వకేట్స్
డో.నెం.9-4-4, గాంధీనగర్, కాకినాడ
సెల్: 9866033899